హుజూరాబాద్‌లో నినదిస్తున్న జడ్పీచైర్‌పర్సన్ విజయ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు

బోనస్ ఇవ్వని కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

• ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ • హుజూరాబాద్‌లో రైతు దీక్ష

హుజూరాబాద్‌టౌన్, మే16: వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని మోసం చేసిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కారును తరిమికొట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ రైతులకు పిలుపునిచ్చారు. గురువారం హుజూరాబాద్‌లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు రైతుదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సన్నాలకే బోనస్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారన్నారు. ఈ విషయం తెలిసి కూడా సీఎం రేవంత్‌రెడ్డి అడ్డదిడ్డంగా మాట్లాడడం బాధాకరమన్నారు. సన్నాలకు ముందు వడ్లు పండించే రైతులందరికీ బోనస్ వేస్తామని, ఓట్లు డబ్బాలో పడగానే దొడ్డు వడ్లకు మాత్రమేనని చెప్పడాన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిందని విమర్శించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు, అన్ని రకాల వడ్లకు బోనస్ రూ.500 చెల్లించాలని, మద్దతు ధర చెల్లించి ప్రభుత్వమే వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల తరుపున ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కాగా, ఈ దీక్షకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, రైతులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పడదం బక్కారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడూరు ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వర్ధనేని రవీందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, పీ లక్ష్మారెడ్డి, పీ దయాకర్‌రెడ్డి, కే కిరణ్‌గౌడ్, కె తిరుపతియాదవ్, ఎడ్ల విజయ్‌కుమార్, ఎల్లయ్య, బెల్లి రాజయ్య, వెంకటేశ్‌గౌడ్, సతీశ్‌గౌడ్, రఘుపతిరెడ్డి, శ్రీనివాస్, రవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బోనస్ ఇచ్చేదాకా పోరు

నిరసన దీక్షలో దొడ్డు రకం వడ్లను చూపుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, రైతులు

• మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్
• ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ రైతు ధర్నా
• తరలివచ్చిన గులాబీ శ్రేణులు

కార్పొరేషన్, మే 16: కాంగ్రెస్ సర్కారు వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చేదాకా పోరాడతామని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ అధినేత పిలుపు మేరకు ఎమ్మెల్యే నివాసంలో గురువారం రైతు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో కాంగ్రెస్ సర్కారు గద్దెనెక్కిందని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా మద్దతు ధరకు అదనంగా రూ.500ల బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేస్తున్నదని విమర్శించారు. ఓట్లు డబ్బాల్లో పడగానే సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చాడని విమర్శించారు. సన్న రకానికే రూ.500 బోనస్ ఇస్తానని చెప్పడం రైతులను మోసం చేయడమేనన్నారు. సర్కారు నిర్లక్ష్యంతోనే ధాన్యం కోనుగోలు సజావుగా సాగడం లేదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 95 లక్షల మెట్రిక్ టన్నులు కొన్నామన్నారు. తెలంగాణలో పంట దిగుబడి తగ్గిందా? లేదంటే రైతులు దళారులకు అమ్ముకున్నారా? చెప్పా లని ప్రశ్నించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగో లు చేయాలన్నారు. లేదంటే రైతుల ఆగ్రహాన్ని ప్రభు త్వం చవిచూడక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ఎంపీపీ లక్ష్మయ్య, వైస్ఎంపీపీ తిరుపతినాయా క్, నేతలు పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, సర్వర్, శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డవేని మధు, పొన్నం అనిల్, బుర్ర తిరుపతిగౌడ్, మంద రాజమల్లు, గంగాధర చందు తదితరులు ఉన్నారు.

బోగస్ సర్కారుకు బుద్ధిచెప్పాలి

• చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
• నియోజకవర్గకేంద్రంలో నిరసన దీక్ష

చొప్పదండి, మే16: పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తెల్లారే సన్నధాన్యానికే రూ. 500 బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించి రైతులను మోసం చేశారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండిపడ్డారు. అన్నదాతలంతా ఏకమై ఈ బోగస్ సర్కారుకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు గురువారం చొప్పదండిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడారు. బోనస్ ఇస్తామని ఊరించి దగా చేసిన కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. ఓట్లు డబ్బాలో పడగానే కాంగ్రెస్‌కు రైతుల అవసరం తీరిందని, అందుకే సన్నవడ్లకే బోనస్ ఇస్తామని చెబుతున్నారని దుయ్యబట్టారు. కష్టాల్లో ఉన్న రైతాంగానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని చెప్పారు. సర్కారు దిగొచ్చేదాకా కొట్లాడుతామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మశ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, నాయకులు మాచర్ల వినయ్, గాండ్ల లక్ష్మణ్, జహీర్, గన్ను శ్రీనివాస్‌రెడ్డి, పెద్దెల్లి అనిల్, నరేశ్ రావన్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి రైతు దీక్షలో నినదిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ నాయకులు

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి, నేతలు

ఇది బోగస్ ప్రభుత్వం

• మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, మే16: అసెంబ్లీ ఎన్నికల ముందు వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు సన్న ధాన్యానికే ఇస్తామంటూ ఇచ్చిన హామీని బోగస్ చేసిందని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ధ్వజమెత్తారు. మానకొండూర్ తహసీల్ ఆఫీసులో నాయబ్ తహసీల్దార్ సమ్మయ్యకు గురువారం ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని దుయ్యబట్టారు. రేవంత్ సర్కారు ఇచ్చిన మాట మేరకు వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు నిరసన తెలిపామన్నారు. కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఉన్నారు.

హామీల అమల్లో విఫలం

మాట్లాడుతున్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

చిగురుమామిడి, మే 16: కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమల్లో విఫలమైందని హుస్నాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ మండిపడ్డారు. హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఓటింగ్ ముగిసిన తెల్లారే బోనస్‌పై మాట మార్చడం సరికాదన్నారు. కాంగ్రెస్ ద్వంద నీతిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ రైతులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా కాసనగొట్టు శ్రీనివాస్, తండ్రి వెంకన్న, R/o. మల్లాపూర్, తిమ్మాపూర్ మం।।, కరీంనగర్ జిల్లా గారు, కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్‌లో ఇంటి నెం. 4-16, విస్తీర్ణం 205 చ.గ.లపై హౌసింగ్ లోను పొందగొరి నా క్లయింటు RBL BANK LTD, కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ కాసనగొట్టు శ్రీనివాస్ గారు పై ప్రాపర్టీని కాసనగొట్టు వెంకన్న, S/o. వీరయ్య, R/o. మల్లాపూర్, తిమ్మాపూర్ మం।।, కరీంనగర్ జిల్లా గారి నుండి రిజిష్టర్డ్ గిఫ్టసెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 4600/2023 ద్వారా పొందియున్నారు. ఇట్టి ప్రాపర్టీకి హద్దులు. తూర్పు: పాశం ఎల్లయ్య గారి భూమి, పడమర: త్రోవ, ఉత్తరం: సింగసాని మల్లేష్ గారి ఇల్లు, దక్షిణం: పాశం కొమురయ్య గారి ఇల్లు. కావున పై లోను వ్యవహారమునకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో RBL BANK LTD కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడు కాగలరు.
ఇట్లు సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★**Peddolla Raju, S/o. Rajaiah,** H.No. 7-20/1, Nizamabad V/o Konaraopet Mandal, Rajanna Sircilla Dist. my surname was changed as **Thallapally Raju S/o Rajaiah.**
NTK-311464

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ ఉద్యోగ మేళా

మాట్లాడుతున్న మునీందర్

కమాన్‌చౌరస్తా, మే 16 : జిల్లా కేంద్రంలో యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ కరీం నగర్ చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో మే 14 నుంచి 16 వ తేదీ వరకు ఉద్యోగ మేళా నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు గౌరిశెట్టి మునీందర్ హాజరై మాట్లాడారు. మేళాలో దాదాపు 100 మందికి ఉద్యోగావకాశాలు కల్పించి నట్లు చెప్పారు. 14 మందిని షార్ట్ లిస్ట్ చేయగా, మరో నలుగురికి స్థానిక సీఏ వద్ద ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఇక్కడ వీ హరీశ్, లక్ష్మీ నారాయణ, సామ లక్ష్మణ్, అంజనీ ప్రసాద్, సతీష్, యూత్ ఫర్ జాబ్ బాధ్యులు శ్రావణ్ కుమార్, షాహెద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

రమేశ్‌కు కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్,మే16: మండలంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ మండలాధ్యక్షుడు రావుల రమేశ్‌కు సూచించారు. గురువారం రావుల రమేశ్ జన్మదినం సందర్భంగా మానకొండూరులో వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఎమ్మెల్యే కేక్ తినిపించి శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్ గంప వెంకన్న, గంట మహిపాల్, పాశం అశోక్ రెడ్డి, పొన్నం అనిల్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గన్నేరువరం,మే16 మండలంలోని గునుకులకొండాపూర్‌లో ఇటీవల దొమ్మాటి శంకర్ తండ్రి ఆశయ్య మరణించగా గురువారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిపై ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ గూడెల్లి ఆంజనేయులు, న్యాలపట్ల శంకర్ గౌడ్, రాజు గౌడ్, మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

శిశుగృహలోని ఏడాదిన్నర పాప దత్తత

దత్తత పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, మే 16: నగరంలోని శిశుగృహలోని ఏడాదిన్నర పాపను సంతానం లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా దత్తత పత్రాలను హైదరాబాద్‌కు చెందిన దంపతులు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత కోసం జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో ఎం.సరస్వతి, సీడబ్ల్యూసీ చైర్మన్ ధనలక్ష్మి, డీసీపీవో శాంత, శిశుగృహ మేనేజర్ తేజస్వి, పీవో తిరుపతి, సామాజిక కార్యకర్త రాజేశ్ ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత.. ముగ్గురిపై కేసు

హుజూరాబాద్ టౌన్, మే16: మండలంలోని రాంపూర్ శివారులో టౌన్ సీఐ బొల్లం రమేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ సాంబయ్యగౌడ్ సిబ్బందితో దాడి చేసి 27 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు. అశోక్ లీలాండ్ మినీ గూడ్స్ వాహనంలో బత్తుల ఆకయ్య, గంటా అనిల్, నర్రఆవుల అనిల్ తరలిస్తుండగా పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. వీరు బియ్యాన్ని అనంతసాగర్‌లోని కోళ్ల ఫారాలకు తరలిస్తున్నట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు.

అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

తిమ్మాపూర్, మే16: మండలంలోని నుస్తులాపూర్ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ ప్రపూల్ దేశాయ్ ఆ కస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం అమలు తీరును పరిశీలించారు. అధికారులకు పలు సూ చనలు చేశారు. పనులను వెంటనే పూర్తిచేసి అందుబాటులో ఉన్న నిధులను మంజూరు చేయాలని ఎంపీడీవో విజయ్ కుమార్‌కు సూచించారు. ట్రైనీ కలెక్టర్ అజయ్ యా దవ్, తహసీల్దార్ కనకయ్య, ఎంపీవో కిరణ్ కుమార్ ఉన్నారు.

ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక

తిమ్మాపూర్, మే16: ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీకి చెందిన విద్యార్థిని పల్లె సహస్ర ఇటీవల జాతీయస్థాయిలో నిర్వహించిన ఎన్డీఏ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికైంది. ఈ సందర్భంగా ఆమెను విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, డీన్ జగన్మోహన్, ప్రిన్సిపాల్ పల్లె శ్యాం సుందర్‌రెడ్డి, పీడీ మహిపాల్ రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

డెంగీ నివారణ అందరి బాధ్యత

• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత
• జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పలుచోట్ల ర్యాలీలు

విద్యానగర్, మే 16: డెంగీ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత అన్నారు. గురువారం సుభాష్‌నగర్ బుట్టి రాజారాం కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా తీసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడిస్ దోమకాటు ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. తీవ్రమైన తలనొప్పి, జ్వరం శరీరంపై దద్దుర్లు, కండరాలు కీళ్ల నొప్పులు రక్తస్రావం వ్యాధి లక్షణాలు అని తెలిపారు. డెంగ్యూ దోమలు కూలర్లు పాత టైర్లు ప్లాస్టిక్ వస్తువులు కొబ్బరి బొండాలు పూలతో వృద్ధి చెందుతాయన్నారు. ప్రజలం దరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డ్రైడే ఫ్రైడే ను పాటించాలని అన్నారు. 2010 సంవత్సరం నుంచి ప్రజలలో డెంగీ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆదేశాల మేర కు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గతేడాది జిల్లాలో 2 డెంగ్యూ కేసులు నిర్ధారణ అ

హుజూరాబాద్‌టౌన్: ర్యాలీ తీస్తున్న వైద్యసిబ్బంది

విద్యానగర్: జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత

య్యాయని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 23 డెంగీ కేసులు నిర్ధారణ అయినట్లు చెప్పారు. ప్రజలు తమ ఇండ్లు ఇంటి పరిసరాల్లో రాబోయే వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకొని దోమల వ్యాప్తిని నివారించడంతో డెంగ్యూ వ్యాధిని పూర్తిగా అరికట్టవచ్చు నన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జువేరియా, డీఐవో డాక్టర్ సాజీదా, డెమో రంగారెడ్డి హెచ్ ఈ కైక ,సీహెచ్ఓ నాగేశ్వర్, రామనాథం ,మల్లయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్లు లింగయ్య, సంతోష్ ,లక్ష్మి తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్‌టౌన్, మే16: జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గురువా రం హుజూరాబాద్ చెల్పూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది ర్యాలీ తీశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ చందు మాట్లాడుతూ భారతదేశంలో మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటారన్నారు. ఇండ్ల పరిసరాలను ఎప్పటికప్పుడూ శుభ్రం చేసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. శుద్ధమైన నీటినే తాగాలని సూచించారు. ర్యాలీలో మెడికల్ ఆఫీసర్ మధూకర్, సీహెచ్ఓ సాజిద్ ఉన్నారు.

జమ్మికుంట, మే16: జాతీయ డెంగీ దినోత్సవాన్ని జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ తీశారు. డెంగీ వ్యా ధి నివారణ చర్యలపై నినాదాలు చేశారు. దోమల నివారణకు అనుసరించాల్సిన విధానాలు వివరించారు. ఇక్కడ వైద్యులు పర్హానుద్దీన్, కార్తీక్, మహోన్నత, హిమబిందు, చందన, సంధ్యారాణి, సీహెచ్‌వో శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు రత్నకుమారి, అరుణ, స్వరూప, సదానందం ఉన్నారు.

వీణవంక, మే 16: జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గురువారం వీధుల గుండా వగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా డా.వరుణ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

నగరంలో భారీ వర్షం

కార్పొరేషన్, మే 16: నగరంలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ దంచికొట్టింది. ఒక్కసారిగా ఆకాశంలో మబ్బులు కమ్ముకొని ఉరుములు, మెరుపులతో వాన పడ్డది. విద్యానగర్, జ్యోతినగర్, భాగ్యనగర్, సాయినగర్, సూర్యనగర్, భగత్‌నగర్ తదితర కాలనీల్లో భారీ వర్షంతో మురుగుకాల్వలు నిండుగా ప్రవహించాయి. పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు కొద్దిసేపు నిలిచిపోవటంతో రాకపోకలు ఇబ్బంది కలిగింది.
కరీంనగర్ రూరల్, మే 16: కరీంనగర్ మండలంలోని బొమ్మకల్, నగునూర్, చామనపల్లి, చెర్లభూత్కూర్, జూబ్లీనగర్ గురువారం అకాల వర్షం కురిసిం ది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది.

నిలిచిన కరెంట్ సరఫరా

మానకొండూర్ రూరల్, మే 16: మండలంలోని వెల్ది, ఊటూర్ సబ్ స్టేషన్లకు వెళ్లే లైన్ గురువారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు లలితాపూర్ కెనాల్ సమీపంలో ఉన్న కరెంటు పోల్‌కు ఉన్న ఇన్‌సోలేటర్ పడిపోయింది. దీంతో వెల్ది, ఊటూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని వెల్ది, వేగురుపల్లి, ఊటూర్, రంగపేట, పచ్చునూర్, లక్ష్మీపూర్, లింగాపూర్, జగ్గయ్యపల్లి, మామిడాలపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపో యింది. ఏఈ ఫసీఅహ్మద్ ఆధ్వర్యంలో మరమ్మతు చేపట్టారు.

శ్రీ విజయ్ చిట్స్ ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కమాన్‌చౌరస్తా, మే 16 : జిల్లా కేంద్రంలోని శ్రీ విజయ్ చిట్ ఫండ్స్ 15వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ బస్ స్టేషన్ ఎదుట చేపట్టిన అన్నదానంను 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సయ్య దంపతులు హాజరై ప్రారంభించారు. ఇక్కడ శ్రీ విజయ చిట్ ఫండ్స్ డైరెక్టర్లు రొంటాల రాంరెడ్డి, మడ్డి సమ్మయ్య గౌడ్, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మడ్డి శ్రీనివాస్ గౌడ్, మడ్డి అఖిల్ గౌడ్, రాంనర్సయ్య గౌడ్, సభ్యులు వేణుమూర్తి, నర్సింగ రావు, శ్రీనివాస్, సత్యనారాయణరావు, రంజిత్ కుమార్ తదితరులు ఉన్నారు.

జిల్లా పోస్టాఫీసుకు ఏసీ వితరణ

ఏసీని అందజేస్తున్న చిదుర సురేశ్ కుటుంబసభ్యులు

విద్యానగర్, మే 16: జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాల కార్యాలయానికి రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ చిదుర భద్రయ్య జ్ఞాపకార్థం గురువారం ఆయన కొడుకు చిదుర సురేశ్ ఏసీని గురువారం వితరణ చేశారు. ఆయ నకు పోస్ట్‌మాస్టర్ పవన్ కుమార్, డిప్యూటీ పోస్టుమాస్టర్ శ్రీధర్, సత్యం, రాజు ఏజెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావికంటి కృష్ణ కిషోర్, ముప్ప శ్రీనివాసారావు గుప్తా, తడి గొప్పుల రవీందర్, జంధిరాల రామకృష్ణ కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

పంట వ్యర్థాలను కాల్చద్దు

ముకరంపుర, మే 16: 400 కేవీ విద్యుత్ లైన్ల కింద రైతులు పంట వ్యర్థాలను తగలబెట్టవద్దని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ చీఫ్ మేనేజర్ పవన్ కుమార్ ఒక ప్రకటనలో రైతులను కోరారు. మానకొండూర్ మండలంలోని అన్నారం, చెంజర్ల, దేవంపల్లి, రంగపేట, పోచంపల్లి, లలితాపూర్, ముంజంపల్లి, పచ్చునూరు, వేగురుపల్లి, వెల్ది గ్రామాలు, చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి, ఇందుర్తి, ముదిమాణిక్యం, ముల్కనూర్, నవాబుపేట, పీచుపల్లి, సుందరగిరి గ్రామాలు, తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్, మన్నెంపల్లి, పర్లపల్లి, పోలంపల్లి, పోరండ్ల గ్రామాల పరిధిలో విద్యుత్ తీగల కింద పంటలు పండించే రైతులు తమ చేన్లలో మిగిలిన పంట వ్యర్థాలను కాల్చే క్రమంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.

విద్యుత్ అంతరాయం

ముకరంపుర, మే 16: నగరంలోని పలు ఫీడర్ల లో మరమ్మతుల నేపథ్యం లో శుక్రవారం ఉదయం 8నుంచి10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్టీఆర్ విగ్రహం ప్రాంతం, హనుమాన్ నగర్, శ్రద్ధ ఇన్ వాడ, ఉజ్వల పార్కు ప్రాంత